**మెస్సర్స్ క్రెసిన్షియా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సర్వే నెంబర్ 296/280/281, శంకాపూర్ గ్రామము, నార్సింగి మండలము, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రము వద్ద ప్రతిపాదించిన ప్రాజెక్టుకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ కొరకు తేది. 20.12.2018 నాడు ఉదయం 11.00 గంటలకు నిర్వహించబడిన సమావేశము యొక్క అంశములు (తెలుగు అను వాదము)**

**ఈ క్రింది ప్యానెల్ సభ్యుల సమక్షంలో సమావేశము జరిగినది.**

| క్రమ సంఖ్య | ప్యానెల్ సభ్యుల పేరు | విభాగము |
|---|---|---|
| 1 | శ్రీ. జి. నగేష్, సంయుక్త కలెక్టర్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్, మెదక్ జిల్లా. | ఛైర్మన్ - పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ |
| 2 | శ్రీ. కె. రవి కుమార్, పర్యావరణ ఇంజనీర్, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ఆర్.సి.పురం. | కన్వీనర్ - పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ. |

**1. ఈ క్రింది అధికారులు మరియు ప్రాజెక్టు ప్రతినిధులు హాజరైనారు.**

| | |
|---|---|
| 1. | శ్రీ. శ్యామ్ ప్రకాష్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తూప్రాన్ డివిజన్, మెదక్ జిల్లా. |
| 2. | శ్రీమతి కె. కృష్ణవేణి, తహశీల్దారు, నార్సింగి మండలము, మెదక్ జిల్లా. |
| 3. | శ్రీ సి. హరి మోహన్ రెడ్డి, మేనేజర్ (పి.అండ్ ఎ) మెస్సర్స్ క్రెసిన్షియా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, (ప్రాజెక్టు ప్రతిపాదకుల ప్రతినిధి). |
| 4. | శ్రీ నారాయణ రావు, శ్రీ మారుతి, కుమారి నవ్య, మెస్సర్స్ ప్రగతి ల్యాబ్స్ అండ్ కన్సల్టెంట్స్ (పి) లిమిటెడ్, హైదరాబాద్ (పర్యావరణ కన్సల్టెంట్స్). |

**1. పర్యావరణ ఇంజనీర్, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము,ఆర్.సి. పురం:** ప్రజలకు మరియు ఛైర్మన్‌కు స్వాగతం పలికి, పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారి ఇ ఐ ఏ నోటిఫికేషన్ (పర్యావరణ ప్రభావిత అంచనా) నెంబర్ యెస్. వో 1533, తేది. 14.09.2006 గురించి క్లుప్తముగా వివరించినారు. తదుపరి ఆయన మెస్సర్స్ క్రెసిన్షియా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సర్వే నెంబర్ 296/280/281,శంకాపూర్ గ్రామము, నార్సింగి మండలము,మెదక్ జిల్లా వారు సింథటిక్ కర్బన రసాయనాలు (ప్రత్యేక రసాయనాలు) ఉత్పత్తి చేయుటకు ప్రతిపాదించిన పరిశ్రమ గురించి పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వ శాఖ వారికి మరియు రాష్ట్ర పర్యావరణ ప్రభావిత అంచనా అధికారులకు అనుమతుల కొరకు దరఖాస్తు చేసినారు అని తెలిపినారు. ప్రస్తావనల యొక్క నిభందనల ప్రకారము, ఇ ఐ ఏ

నోటిఫికేషన్ 2006 (పర్యావరణ ప్రభావిత అంచనా) మరియు తదుపరి సవరణల ప్రకారము ఇట్టి ప్రాజెక్టు 5 (ఎఫ్) అండ్ బి1 తరగతి క్రింద ఉండినందున మరియు సింథటిక్ కర్బన రసాయనాల ఉత్పత్తి చేయుట కొరకు పర్యావరణ అనుమతులు పొందుట తప్పనిసరి అని తెలిపినారు. తదుపరి ఆయన ప్రజాభిప్రాయ సేకరణ, పర్యావరణ అనుమతుల కొరకు చేయవలసిన అవసరము ఉన్నదని,రాష్ట్ర పర్యావరణ ప్రభావిత అంచనా అధికారులు పర్యావరణ అనుమతుల కొరకు దీనిని పరిశీలింతురని చెప్పినాడు. మెస్సర్స్ క్రెసిన్షియా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సింథటిక్ కర్బన రసాయనాలు (ప్రత్యేక రసాయనాలు - ఫినైల్ ఈథైల్ ఆల్కాహాల్, ఫినైల్ ఈథైల్ మిథైల్ ఈథర్,వినైల్ సల్ఫోన్ ఎస్టర్ (అసిటానిలైడ్ క్షారము) మొత్తము సామర్థ్యము రోజుకు 3.0 టన్నులు ఉత్పత్తి చేయుటకు ప్రతిపాదించుచున్నారని, ప్రస్తుత ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి పత్రికా ప్రకటన ఈనాడు (తెలుగు) మరియు హన్స్ ఇండియా (ఆంగ్ల) దిన పత్రికలనందు తేది. 20.11.2018 నాడు ప్రతిపాదిత ప్రాజెక్టు గురించి ప్రజల నుండి సూచనలు, అభిప్రాయములు, వ్యాఖ్యానములు మరియు అభ్యంతరములు సేకరించుటకు ప్రచురించినట్లు మరియు పర్యావరణ ప్రభావిత అంచనా, సారాంశము యొక్క ప్రతులు ప్రజలకు వివిధ కార్యాలయములలో, ప్రచురించిన ప్రకటనలో పేర్కొన్న ప్రకారం అందుబాటులో ఉంచినట్లు తెలిపినాడు. ప్రజాభిప్రాయ సేకరణకు ముందురోజు మరియు అదే రోజు శంకాపూర్ గ్రామము నందు ప్రజలకు తెలియుటకు డప్పు చాటింపు ప్రచారము చేసినట్లు చెప్పినారు. ఇ ఐ ఏ నోటిఫికేషన్ (పర్యావరణ ప్రభావిత అంచనా) నెంబర్ యెస్.వో. 1533, తేది. 14.09.2006 మరియు తదుపరి చేయబడిన సవరణల ప్రకారము ప్రజాభిప్రాయ సేకరణ ప్రాజెక్టు స్థలము వద్ద జరుపబడునని మరియి ఇట్టి ప్రజాభిప్రాయ సేకరణ పారదర్శకముగా మరియు ప్రతి ఒక్కరూ వారి యొక్క సూచనలు, అభిప్రాయాలు, వ్యాఖ్యానములు మరియు అభ్యంతరములు వెల్లడి చేయవచ్చని, లిఖితపూర్వక లేఖలు సమర్పించవచ్చని ఇప్పటి వరకు ఎట్టి లిఖితపూర్వక లేఖలు రాలేదని వివరించినారు. ఈ సమావేశము యొక్క పూర్తి అంశములు (మినిట్స్) నమోదు చేయబడునని మరియు దీనిని ప్రభుత్వమునకు తదుపరి చర్యలకు గాను పంపబడునని తెలిపినాడు.తదుపరి ఆయన ప్రాజెక్టు ప్రతిపాదకులను, కన్సల్టెంట్లను ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వివరములు, స్వభావము, లక్షణములను మరియు పర్యావరణ ప్రభావిత అంచనా, సారాంశము వివరించవలసినదిగా కోరినాడు.

2. **ప్రజాభిప్రాయ సేకరణ సమావేశపు ఛైర్మన్, సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా అదనపు మెజిస్ట్రేట్, మెదక్ జిల్లా :** సమావేశమునకు వచ్చిన ప్రజలకు స్వాగతం చెప్పారు మరియు సభ కార్యక్రమాన్ని కొనసాగించినారు. ప్రజాభిప్రాయ సేకరణ క్రమాన్ని వివరించి,ప్రతిపాదిత ప్రాజెక్ట్ గురించి వివరిస్తూ, మెస్సర్స్ క్రెసిన్షియా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సర్వే నెంబ

ర్ 296/280/281, శంకాపూర్ గ్రామము, నార్సింగి మండలము, మేదక్ జిల్లా వద్ద ప్రత్యేక రసాయనాల తయారీ కొరకు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క ముసాయిదా పార్యవరణ ప్రభావిత అంచనా నివేదిక పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వ శాఖకు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి పర్యావరణ అనుమతుల కొరకు సమర్పించింది, మరియు ఇట్టి అనుమతులు పరిశీలించుటకు ప్రజాభిప్రాయ సేకరణను ప్రజల యొక్క అభిప్రాయములు, సూచనలు, వ్యాఖ్యానములు స్వీకరించుటకు ఏర్పాటు చేయబడినది అని చెప్పినారు. ప్రతిపాదిత ప్రాజెక్టు గురించి ప్రజలు తమ యొక్క అభిప్రాయములు, సూచనలు, వ్యాఖ్యానములు వెల్లడి చేయవచ్చును కనుక సమావేశమునకు వచ్చిన ప్రజలు ప్రాజెక్ట్ ప్రతినిధులు చెప్పుచున్న వివరాలు అనగా, ప్రాజెక్ట్ వలన ఏర్పడు ప్రతికూలతలు, వారు తీసుకొంటున్న కాలుష్య నియంత్రణ, నివారణ చర్యలు మొదలగునవి జాగ్రత్తగా విని వారియొక్క అభిప్రాయములు, సూచనలు, వ్యాఖ్యానములు తెలియచేయాలని మరియు ఈ సమావేశ వివరాలు, అంశములు(మినిట్స్) మరియు దృశ్యశ్రవణ రికార్డును ప్రజల కొరకు సంబంధింత కార్యాలయాల వద్ద ఉంచబడునని మరియు ఇవన్నీ పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వశాఖకు, తెలంగాణ రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలికి తదుపరి చర్యలకు పంపబడునని తెలిపినారు.

**3. కుమారి నవ్య, మెస్సర్స్ ప్రగతి ల్యాబ్స్ అండ్ కన్సల్టెంట్స్ (ప్రై) లిమిటెడ్, హైదరాబాద్ (పర్యావరణ కన్సల్టెంట్స్) :** సమావేశమునకు వచ్చిన ప్రజలందరికి స్వాగతం తెలిపారు. ఆమె తెలియజేసినది ఏమనగా, మెస్సర్స్ క్రెసిన్షియా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సర్వే నెంబర్ 296/280/281, శంకాపూర్ గ్రామము, నార్సింగి మండలము, మెదక్ జిల్లా వద్ద ప్రత్యేక రసాయనాలను అనగా పెట్రో ఆధారిత ముడి సరుకుల నుండి ఉత్పత్తి చేయుట కొరకు ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఏర్పాటు చేయుచున్నారని, పెరుగుతున్న జనాభా అవసరాలకు తగిన విధంగా అన్ని పరిశ్రమల స్థాపన జరగాలని, సరిపోయేంత ఉత్పత్తి చేయబడాలని, పరిశ్రమలు అన్ని సమాజం పైన మరియు పర్యావరణం పైన అనుకూల మరియు ప్రతికూల ప్రభావాన్ని కలిగి ఉంటాయని, పరిశ్రమ అంటే ఉద్యోగల కల్పన మరియు వస్తు తయారీ మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉంటాయని ఆమె చెప్పారు. అనూకూల ఫలితాలతో పాటు పర్యావరణ ప్రతికూల ఫలితాలు అంటే కాలుష్యం, వనరుల క్షీణత, ఆరోగ్యవైపరిత్యాలు, భూమి కోత, పంట దిగుబడి తగ్గుట మొదలగునవి ఏర్పడును. సరియగు ఆధునిక విధానాలు ఆచరించుట వలన ప్రతికూల ప్రభావాలను పరిమితం చేయగలము అని చెప్పినారు.ఈ విధమైన ప్రతికూల ప్రభావాలను అంచనా వేస్తూ పరిశ్రమ ప్రభావిత అంచనా నివేధికను, పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వశాఖ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ అనుమతుల కొరకు మంత్రిత్వశాఖ చేత

జారీ చేయబడిన ప్రస్తావనల యొక్క నియమాల అనుసారంగా నివేదిక తయారు చేయడానికి, పర్యావరణ ప్రతికూల ప్రభావాలను పరిమితం చేయడానికి మరియు వీటి ప్రభావం నిరోధించడానికి ప్రత్యామ్నాయ సాంకేతికలు ఏర్పాటు చేయుట కొరకు మరియు మంత్రిత్వ శాఖ నుండి కాలుష్య నియంత్రణ మండలి వారి నుండి అనుమతులు పొందటానికి ప్రాజెక్ట్ నివేదికను తయారు చేయడం కొరకు మెస్సెర్స్ క్రెసిన్షియా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మాకు అంటే మెస్సెర్స్ ప్రగతి ల్యాబ్స్ అండ్ కన్సల్టెంట్స్ వారికి ఈ పనిని అప్పగించింది.

దీని దృష్ట్యా, పర్యావరణ అధ్యయన అంచనా, ప్రాజెక్ట్ ప్రతిపాదిత స్థలము నుండి 10 కి.మీ. పరిధిలో చేపట్టబడినది. ప్రతిపాదిత పరిశ్రమ తక్కువ పరిమాణంలో నీరు మరియు ఇంధనం వినియోగం చేస్తుంది దీని ప్రకారం పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వ శాఖ ప్రతిపాదిత ప్రాజెక్టును క్యాటగిరి బి-1 నందు చేర్చినది (మధ్య తరహా పరిశ్రమ) వాయు ప్రభావం, పరిసరాల ధ్వని, శబ్దం, భూగర్భ, ఉపరితల జల నాణ్యత, భూసారం, భూమి వినియోగం, పర్యావరణం మరియు సామాజిక అంశాలు అధ్యాయనము చేయడానికి ప్రతిపాదించబడినవి. ప్రతిపాదిత ప్రాజెక్ట్ దగ్గరలో శంకాపూర్, ఖాజాపూర్, కోమటిపల్లి అను మూడు అటవీ ప్రాంతాలు ఉన్నాయి, పర్యావరణ పార్కులు, జంతువుల పార్క్ మరియు పర్యావరణ పరముగా సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించబడినవి ఏమియు లేవు. ఒక జలవనరు సోలిపేట చెరువు పేరుతో ప్రతిపాదిత ప్రాజెక్టుకు 2.5 km దూరములో మరియు మీర్జాపల్లి రైల్వేస్టేషన్ 4.8km దూరములలో ఉన్నవి. పరిసరాల గాలి, వాయువు నాణ్యత, పర్యవేక్షణ 8 ప్రదేశాలలో చేయబడినది మరియు ఈ వివరములు నివేదిక నందు పొందుపర్చబడినవని చెప్పినారు. అధ్యాయన ప్రాంతములో కేంద్రీకృతమైన వాయు కాలుష్య గాఢతలు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశించిన జాతీయ వాయు ప్రమాణాలకు లోబడి ఉన్నాయని, భూమియొక్క నాణ్యత, ఉపరితల, భూగర్భ జలాల నాణ్యత పర్యవేక్షణ ప్రమాణాలు నివేదిక నందు పొందుపర్చబడినవని,అధ్యాయన ప్రాంతములో చేయబడిన మరియు సేకరించబడిన భూగర్భ జల, ఉపరితల జల నాణ్యత ప్రమాణాలు ఐ.యస్:10500 మరియు ఐ.యస్:2296 ప్రమాణాలతో పోల్చబడినవని ఇవి పరిమితిలోనే ఉన్నవని తెలిపినది. అధ్యయమ ప్రాంతములోని భూసార పరీక్షల ప్రకారం నత్రజని మరియు పోటాషియం ప్రమాణాలకు లోబడి ఉన్నవని, మరియు భాస్వరపు గాఢత ప్రమాణాల కన్నా తక్కువగా ఉన్నదని తెల్పినారు. జనాభా 2011 లెక్కల ప్రకారము

మొత్తము అధ్యయన ప్రాంతములోని జనాభా 89317 అని మరియు జనాభాలో అత్యధికులు వ్యవసాయము పైన ఆధారపడి ఉన్నారని, అక్షరాస్యత శాతము 51% గా ఉన్నదని తెలిపినది. చదువుకున్న వారి శాతం ఎక్కువగా ఉన్నాకూడా నిరుద్యోగము అధికంగా ఉన్నదని, ప్రస్తుత ప్రతిపాదిత ప్రాజెక్టు పెట్టుబడి వ్యయము రూ. 470 లక్షలుగా ఉన్నదని పరిశ్రమ మొత్తము విస్తీర్ణం 5.0 ఎకరాలు అని అందులో 1.65ఎకరాలు పచ్చదనము పెంచుటకు గాను దాదాపు 1066 మొక్కలు / చెట్లు రకరకాల పండ్లు మరియు మూలికలకు సంబంధించినవి వృద్ధి చేయుటకు ప్రతిపాదించబడినదని మరియు ఈ పరిశ్రమ మధ్యతరహా పరిశ్రమ కనుక పర్యావరణ ప్రతికూల ప్రభావం ఉండదని తెలిపినది.

పరిశ్రమ ఉత్పత్తి ప్రక్రియనందు వెలువడు కాలుష్యముల నియంత్రణ (సల్ఫర్ అండ్ HCl వాయువు) ఉత్పత్తి బ్లాక్ యొక్క వెంట్ నందు అల్కాలి స్క్రబ్బర్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించినదని,1.0 టి.పి.హెచ్. సామర్థ్యం కల బొగ్గుతో మండు బాయిలర్ మరియు 63.0 కేవిఏ జనరేటర్ సెట్ తగు కాలుష్య నియంత్రణ పరికరాలతో సరియగు ఎత్తు కలిగిన పొగ గొట్టాలతో వాయు కాలుష్యము ఏర్పడకుండా సరియగు విధముగా స్థాపన చేయుటకు ప్రతిపాదించినదని తెలిపినారు. వాహనాల ద్వారా ముడిసరుకుల మరియు రసాయనాల రవాణా చేయునపుడు సరుకులు మరియు రసాయనాలు మొదలగునవి టార్పాలిన్లతో కప్పబడునని మరియు నిర్మాణ దశలో దుమ్ము, ధూళి కాలుష్యాలను పరిమితం చేయుటకు గాను, చదును చేయునప్పడు, తవ్వునపుడు మరియు అవసరమైన చోట నీటిని చల్లు పరికరములు ఏర్పాటు చేయబడునని ,బాయిలర్, జనరేటర్లు, కూలింగ్ టవర్ మరియు ప్లాంట్ యంత్రాలను ఏర్పాటు చేయునపుడు శబ్ద కాలుష్యము ఏర్పడునని, కనుక శబ్దం రాకుండా శబ్ద నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేయుట ద్వారా నియంత్రించబడునని, పనిచేయు వ్యక్తులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు ఇవ్వబడునని తెలిపినారు. పెద్ద యంత్రాల నిర్వహణ సక్రమముగా చేయబడునని, గ్రామ రోడ్డులపై ప్రయాణించు వాహనాల వేగం గంటకు 25 కి.మీ.లకు పరిమితం చేయబడునని తెలిపినారు. పరిశ్రమకు అవసరమైన 18.0 కె.ఎల్.డి. నీరు భూగర్బ జలాల ద్వారా వినియోగం చేయబడునని, అనవసరముగా వాహనములు హారన్ మోగించుట నిరోధించబడునని తెలిపినారు.పరిశ్రమ అంచనావేయబడిన కాలుష్య వ్యర్ధ జలాలు 10.15 కె.ఎల్.డి పూర్తిగా శుద్ధి చేయబడి పచ్చదనం అభివృద్ధికి వినియోగం చేయబడునని మరియు కాలుష్య వ్యర్ధ జలాలు శూన్య విడుదల

విధానము (స్ట్రిప్పర్, ఎం ఈ ఈ, ఏ టిఎఫ్‌డి మరియు ఆర్.ఓ) ద్వారా శుద్ధి చేయడునని, కనుక ఎట్టి కాలుష్య వ్యర్ధం విడుదల చేయబడదని తెలిపారు. అన్ని రసాయనాలు నిల్వ ఉంచు స్థలాలు పటిష్టముగా కాంక్రీటు చేయుట ద్వారా భూగర్బ జలాలు కాపాడబడునని తెలిపినారు. కలుషితము కాకుండా మరియు భూమి కాలుష్యము చెందకుండా కాపాడబడునని తెలిపినారు. వర్షపు నీరు నిల్వ చేయుట ద్వారా భూగర్బ జలాలు వృద్ధి చేయబడునని తద్వారా నిర్మాణ దశలో నీటి సమృద్ధత ఉండునని వారు తెలిపారు. ప్రాజెక్ట్ ప్రతిపాదకులు రసాయన వ్యర్ధ జలాలు శుద్ధి చేయు ప్లాంట్ యొక్క ఘణ, వ్యర్థపదార్థాలను టి ఎస్.డి.ఎఫ్. వారికి,ఎం.ఈ.ఈ నుండి ఉత్పన్నమైన అకర్బన లవణాలు అనగా $Na_2SO_4$ & NaCl వంటి వాటిని అధికారిక పునర్వినియోగం చేయువారికి ఇవ్వబడునని, వినియోగము చేసిన ఆయిల్ వ్యర్థాలు, విషపూరిత కంటైనర్లు అధికారిక పునర్వినియోగం చేయువారికి ఇవ్వబడుననని, వంట గదిలోని తడిచెత్త ఆహార వ్యర్థాలు హరిత వనము నందు వేయు కంపోస్టు తయారీకి పంపబడునని తెలిపినారు. ప్రాజెక్ట్ ప్రతిపాదకులు 33% పచ్చదనమును 1065 విభిన్న స్థానిక మొక్కలతో అభివృద్ధి చేయబడునని మరియు ఒక తోట మాలి / తోటల సంరక్షకుడిని నియమించి సంరక్షణ చేయబడునని,పర్యావరణ పరిరక్షణ ప్రణాళిక కొరకు రూ. 44 లక్షలను వ్యయము చేయుచున్నారని తెలిపినది. పరిశ్రమ కూడా పర్యావరణ పర్యవేక్షణ కార్యక్రమాలకు మరియు నిర్వహణ రూ. 17.0 లక్షలు ప్రతి సం. కేటాయించాలని ప్రతిపాదించిందని తెలిపినారు. ప్రాజెక్టు వలన ప్రయోజనాలను పర్యావరణ కన్సల్టెంట్స్ తెలుపుతూ సింథటిక్ కర్బన రసాయనాల పరిశ్రమ నుండి ఉత్పత్తి కాబడు ఉత్పత్తులకు విదేశాలలో ఎక్కువ డిమాండ్ ఉన్నదని తద్వారా ఎగుమతిని హెచ్చు చేయడం ద్వారా మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయ వనరులు పన్ను రూపంలో పెరుగునునని చెప్పారు. గ్రామంలోని స్థానికులకు, పరిశ్రమ నిర్మాణ సమయంలో సుమారు 20 మందికి మరియు నిర్వహణ సమయంలో సుమారు 64 మందికి వరుసగా ఉద్యోగ కల్పన చేస్తుందని (స్థిర లేదా ఒప్పంద) తెలిపినారు. అధ్యాయన ప్రాంతములోని ఆర్థిక, సామాజిక స్థితులను విద్య, త్రాగు నీరు, నీటి సరఫరా, మౌలిక వసతులు, ఆరోగ్య సంరక్షణను పరిశ్రమ మెరుగుపరుస్తుందని తెలిపారు. కార్పోరేట్ పర్యావరణ బాధ్యత కొరకు పైన చెప్పిన 2 % పెట్టుబడి వ్యయమును కార్పోరేట్ పర్యావరణ బాధ్యతలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ సమావేశములో లేవనెత్తిన అంశముల పైన కూడా నిర్వహించబడును.విభిన్నమైన మొక్కలు మరియు చెట్లు హరిత వనము క్రింద నాటబడునని, శబ్ద మరియు వాయు

కాలుష్యములను పరిమితి చేయుటయేకాక, పరిసరాల సహజత్వమును కాపాడునని మరియు పరిశ్రమ యాజమాన్యము గ్రామ ప్రజల సమస్యలను తప్పక పరిశీలించునని, అమలు చేయునని, సరియగు చర్యలు చేపట్టునని ఆమె తెలియచేసినది.

4. **శ్రీ సి. హరి మోహన్ రెడ్డి, మేనేజర్ (పి అండ్ ఏ) మెస్సెర్స్ క్రెసిన్షియా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, (ప్రాజెక్టు ప్రతిపాదకుల ప్రతినిధి):** ప్రజాభిప్రాయ సేకరణ సమావేశానికి విచారణకు వచ్చిన వారికి స్వాగతం తెలిపారు. ప్రతిపాదిత ప్రాజెక్టు గురించి వివరంగా పర్యావరణ కన్సల్టెంట్ చెప్పారని,ప్రజలను వారి యొక్క విలువైన సూచనలను, అభ్యంతరాలను ఏవేని ఉన్నచో తెలపాలని కోరాడు. శంకాపూర్ గ్రామ ప్రజలకు ఉపాధి కల్పనకు హామి ఇచ్చారు. ఆ విధంగానే యాజమాన్యం విద్యకు మరియు ఇతర విషయాలకు, గ్రామ ప్రజల డిమాండ్లను తీర్చడానికి తన లాభాలతో ఆర్థిక సహాయము చేస్తుందని తెలిపారు.

5. **ఛైర్మన్ - పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ: సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా అదనపు జిల్లా మెజిస్ట్రేట్ :** సమావేశానికి హాజరైన ప్రజలను నిర్భయంగా వారి యొక్క సూచనలను, అభ్యంతరాలను, అభిప్రాయాలను తెలపవల్సిందిగా కోరారు.

6. ఈ క్రింది వ్యక్తులు తమ యొక్క అభిప్రాయాలను, సూచనలను ఈ క్రింద తెలిపిన విధంగా వెల్లడి చేశారు.

1. **శ్రీ విజయ్, శంకాపూర్ గ్రామము :** శంకాపూర్ గ్రామము తరపున తాను పూర్తిగా ప్రతిపాదిత ప్రాజెక్టు వ్యతిరేకిస్తున్నట్లు మరియు తిరస్కరిస్తున్నట్లు తెలిపాడు. ఇట్టి ప్రతిపాదిత ఫార్మా పరిశ్రమ స్థాపన గ్రామంలో కాలుష్యం / దుర్వాసన/ వాయు కాలుష్యం మరియు సంబంధిత వ్యాధులను కలుగచేస్తుందని గ్రామస్థులు శ్వాస కోశ, దుర్వాసన వాయు కాలుష్యం, ఆరోగ్యానికి హాని కలుగుచేస్తుందని, గ్రామస్తులు శ్వాస కోశ, ఆస్తమా వంటి రోగాలతో బాధపడతారని, ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం $PM_{10}$ & $PM_{2.5}$ గాఢతలు పరిసరాల గాలి నందు ప్రమాణాలకు తక్కువగా ఉండాలి. భారీగా వాహన రవాణా జరుగడం వల్ల $PM_{10}$ & $PM_{2.5}$ వాతావరణంలో అతిగా ఏర్పాడతాయని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టు శంకాపూర్ నందు ఉన్న ప్రజా నివాసాలకు చాలా దగ్గరలో ఉందని, శంకాపూర్ గ్రామానికి 100 మీటర్ల దూరంలో, పాఠశాలకు చాలా దగ్గర్లో ఉందని చెప్పాడు. ప్రతిపాదిత ప్రాజెక్టు వలన ఏర్పడే దుష్ఫలితాల గురించి గ్రామస్తులకు హెచ్చరికచేస్తూ భారతదేశంలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు వాయు కాలుష్యం వలన చనిపోతున్నారని, గ్రామానికి దగ్గరలో ఉన్న కాముని చెరువుకు, అరణ్య ప్రాంతం లోని పశు, పక్షులకు, చెట్లకు కలుషిత వాయువు వలన మరియు కలుషిత జలాలు వదిలే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు వలన హాని కలుగుతుందని చెప్పాడు. తదుపరి ప్రతిపాదిత ప్రాజెక్టు వలన భూగర్భ జలాలు, భూమి మరి

యు భూసారము దెబ్బతింటాయని దాని వల్ల పంటలు పండే సారవంతమైన భూములు నాశనం అవుతాయని చెప్పి ప్రభుత్వ అధికారులను ఇటువంటి పరిశ్రమలకు అనుమతులు ఇవ్వోద్దని, పర్యావరణ హాని లేకుండా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలని కోరాడు. పరిశ్రమకు దగ్గరలో ఉన్న జనావాసాల ప్రజలు దుమ్ము, ధూళి కాలుష్యాల వలన భాదలు పడుతున్నారని కొంతమంది గ్రామస్తులు ఈ కాలుష్యం వలన మృత్తి చెందారని, దానికి గాను వారు ఆగ్రహం చెందారని గ్రామంలోని రచ్చబండ వద్ద వారు ఆగ్రహం వెలిబుచ్చారని పరిశ్రమ యాజమాన్యానికి తెలిపాడు. ప్రతిపాదిత ప్రాజెక్టును ఇతర ప్రదేశానికి తరిలించాలని చెప్తూ తన వ్యతిరేకతను గట్టిగా తెలిపాడు.

2. **శ్రీ కుమార్, శంకాపూర్ గ్రామం** ః ఈయన ప్రాజెక్టు స్థాపన వ్యతిరేకిస్తున్నానని చెప్పాడు. ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపన వలన కలిగే దుష్ఫలితాల గురించి మునుపు మాట్లాడిన వారు చెప్పారని, గ్రామానికి దగ్గరలో ఉన్న ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమ యొక్క భారీ వాహనాలు రోడ్ల పైన తిరిగి రోడ్లను పాడు చేశాయని, అత్యవసర సమయంలో గ్రామస్తులు ఈ రోడ్లపైన ఆసుపత్రికి వెళ్లడానికి ప్రయాణం చేయడం కష్టంగా ఉందని ఇంతవరకు ఎవ్వరూ ఈ సమస్యను పరిష్కరించలేదని, రోడ్లను బాగు చేయలేదని, గ్రామస్తులకు తెలిపారు. ప్రాజెక్టు యాజామాన్యాన్ని ఉద్యోగాల కొరకు నమ్మవద్దని తెలిపాడు. గోతులతో నిండిన రోడ్లను పూడ్చటానికి సమీపంలో ఉన్న ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమ ఘన వ్యర్థాలను వినియోగిస్తున్నాయని, గ్రామస్తులు వారి ఆదాయములో 90% ఖర్చు వైద్యం కొరకు చేస్తున్నారని తెలిపాడు. ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపన వలన ఏర్పడే కాలుష్యం వలన పిల్లలు గర్భాలలోనే చనిపోతారని చెప్పి,ప్రభుత్వ అధికారులను కాలుష్య రహిత పరిశ్రమలు అంటే విత్తన ప్రక్రియ, చాక్లెటు పరిశ్రమల వంటి వాటికి మాత్రమే ఇవ్వాలని, రసాయన పరిశ్రమలకు అనుమతులు ఇవ్వొద్దని తెలిపాడు. తమ గ్రామంలోని ఆయకట్టు ప్రాంతము చాలా చిన్నదని ప్రతిపాదిత ప్రాజెక్టు కలిగించే నీటి కాలుష్యం వలన ఇవి కూడా పాడవుతాయని అభిప్రాయపడ్డాడు. ఆరోగ్యానికి హాని కలిగించే ఇట్టి ప్రాజెక్టు స్థాపనకు అనుమతులు ఇవ్వొద్దని గట్టిగా చెప్పారు. శంకాపూర్ గ్రామస్తులకు తక్కువ అక్షరాస్యత ఉన్నా పరిపక్వత ఉన్నదని, తాము ఇప్పటికే ఖాజాపూర్ నందు ఉన్న ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమ వలన నీటి కాలుష్యం, వాయు కాలుష్యం భారీన పడుతున్నందున, పరిశ్రమ వెదజల్లే కాలుష్యాల గురించి నివృత్తి చేయాలని కోరాడు. తమను, తమ పిల్లలను కాలుష్యం భారీన పడకుండా చూడాలని, ఈరకమైన ఫార్మా ప్రతిపాధిత ప్రాజెక్టు స్థాపనకు ఏర్పాటు చేయబడి

న నియమాలు, చట్టాలు తెలియచేయాలని కాలుష్య నియంత్రణ మండలిని కోరాడు. తమ యొక్క గ్రామానికి ప్రతిపాదిత ప్రాజెక్టు అవసరం లేదని, స్థాపన చేస్తే ప్రజాగ్రహం చూడాల్సి వస్తుందని చెప్పి ప్రాజెక్టు స్థాపనకు తన వ్యతిరేకత తెలిపాడు.

3. **శ్రీ అనిల్ గౌడ్, శంకాపూర్ గ్రామము**: పరిశ్రమ యాజమాన్యము వారు నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) గ్రామ పంచాయతీ నుండి పొందినామని చెపుతున్నారని, ఇదే విధంగా సోలార్ పవర్ ప్రాజెక్టు స్థాపన చేశారని మరియు ఆ సమయంలో యాజమాన్యము గ్రామస్థులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిందని కాని ఇవ్వలేదని, అప్పుడు గ్రామస్తులు అందరూ జిల్లా స్థాయి , మండల స్థాయి అధికారుల వద్దకు వెళ్ళారని, అధికారులు గ్రామస్తులకు సోలార్ పవర్ ప్లాంట్ నందు ఇతర యూనిట్ల నందు ఉద్యోగాలు ఇస్తామని ఒక జాబితా తయారు చేయాలని చెప్పారని, కానీ ఇంతవరకు స్థానిక గ్రామస్తులకు ఉద్యోగాలు ఇవ్వలేదని చెప్పాడు, దాదాపు 200 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలకు మరియు 10 నివాస గృహాలకు సమీపంలో ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలము ఉన్నదని, ఏదేని కాలుష్య సమస్య ఏర్పడితే, ఏ రాజకీయ నాయకుడు లేదా ప్రభుత్వ అధికారి రారని తెలిపాడు. ఒక తెలుగు సినిమాలోని ఉదతం జ్ఞాపకం చేస్తూ యాజమాన్యం కాలుష్యానికి సంబంధించిన విషయాలలో ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని వాస్తవాలను దాస్తుందని తెలిపాడు. శంఖాపూర్ గ్రామ పిల్లలు కాలుష్య ప్రభావానికి గురి అవుతారని మాసాయిపేట గ్రామంలో జరిగిన రైల్ ప్రమాదంలో మృతి చెందిన 30 మంది పిల్లల ఉదంతాన్ని గుర్తు చేస్తూ , చందంపేట్ గ్రామస్తులు కూడా ఫార్మా పరిశ్రమ వలన నీటి కాలుష్య, వాయు కాలుష్య సమస్యలను అనుభవిస్తున్నారని మరియు ఇదే రకమైన భయాన్ని శంకాపూర్ ప్రజలకు పట్టిందని తెలిపాడు. పరిశ్రమలో స్థాపన చేసే రియాక్టర్లను నిర్వహించడానికి బిహార్ వ్యక్తులకు ఉద్యోగాలు ఇస్తారని చెప్పాడు. ఔషద పరిశ్రమల కాలుష్య ప్రభావం వలన తాను ధౌల్తాబాత్ ప్రయాణం చేసినప్పుడు వాంతులు చేసుకొన్నానని, తలనొప్పి, దుర్వాసనతో బాధపడ్డానని, ఒకవేళ ప్రతిపాదిత పరిశ్రమ ఈ గ్రామంలో స్థాపిస్తే అదే పరస్థితి వస్తుందని చెప్పాడు.శంకాపూర్ గ్రామంలో ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనను ఈయన వ్యతిరేకించాడు.

4. **శ్రీమతి భారతి, శంకాపూర్ గ్రామము** : ఈమె ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనను వ్యతిరేకించింది. తమ యొక్క వ్యవసాయ భూములు ప్రతిపాదిత ప్రాజెక్టు సమీపంలో ఉన్నాయని, మరియు తమ గ్రామమునకు ప్రతిపాదిత ప్రాజెక్టు అవసరం లేదని మరియు కాలుష్యం లేని పరిశ్రమలను స్థాపన చేసి తమకు జీవన భృతి కల్పించమని కోరింది.

**5. శ్రీమతి సులోచన, శంకాపూర్ గ్రామము :** ఈమె ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనను వ్యతిరేకించింది. తన యొక్క వ్యవసాయ భూములు ప్రతిపాదిత ప్రాజెక్టు సమీపంలో ఉన్నాయని, మరియు పంటలు పండకపోవడం వలన ఆర్థిక సమస్యలు ఎదురుకొంటున్నామని ప్రతిపాదిత ప్రాజెక్టు అవసరం లేదని తెలిపింది.

**6. శ్రీ. జె. సిద్ధిరాములు గౌడ్, శంకాపూర్ గ్రామము :** ఇంతకు మునుపు మాట్లాడిన వారి మాటలు నిజమని, ప్రతిపాదిత ప్రాజెక్టు పాఠశాలకు సమీపంలో ఉందని కనుక ఇట్టి ప్రాజెక్టును వేరే స్థలమునకు తరలించాలని కోరాడు. ముగ్గురు రైతు కుటుంబాలు సోలార్ పవర్ ప్లాంట్ వద్ద నివాసంగా ఉన్నారని, సోలార్ పవర్ ప్లాంట్‌కు కంచె వేయడం వలన రోడ్ లేకుండా అయినదని, సుమారు 9 సం. నుండి వ్యవసాయ భూముల సమస్యలతో భాదపడుతున్నారని, స్థానిక అధికారులు వెంటనే పరిశ్రమ యాజమాన్యానికి వ్యతిరేకంగా చర్యలు తీసూకొని న్యాయం చేయాలని, తమ గ్రామానికి పరిశ్రమ అవసరం లేదని, తాను ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపాడు.

**7. శ్రీ. రమేశ్ గౌడ్, శంకాపూర్ గ్రామము :** తన వ్యవసాయ భూములు ప్రతిపాదిత ప్రాజెక్టు సమీపంలో ఉన్నాయని , ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారని అడిగాడు. గ్రామంలో ఎవ్వరూ కూడా ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనకు అనుకూలంగా లేరని, మరియు పరిశ్రమ యాజమాన్యం తమ గ్రామ పంచాయితీ నుండి నిరభ్యంతర ధృవీకరణ పొందామని చెపుతుందని, గ్రామ సభ నిర్వహించకుండా ఏవిధంగా నిరభ్యంతర ధృవీకరణ ప్రతంను ప్రతిపాదిత ప్రాజెక్టుకు ఇస్తారని గ్రామస్తులను అడిగాడు. ప్రతిపాదిత ప్రాజెక్టు సమీపంలో తన వ్యవసాయ భూములు ఉన్నాయని, తమ గ్రామానికి ప్రతి పాదిత ప్రాజెక్టు అవసరం లేదని,స్థాపన చేయవద్దని పరిశ్రమ యాజమాన్యాన్ని హెచ్చరించి తన వ్యతిరేకతను తెలిపాడు.

**8. శ్రీ శ్రీనివాస్, శంకాపూర్ గ్రామము :** ప్రతిపాధించిన ఫార్మా పరిశ్రమ స్థాపన యొక్క నియమనిభంధనలను, విధానాల గురించి మరియు ప్రాజెక్టుకు మరియు గ్రామానికి మధ్య ఉండవల్సిన కనీస దూరం గురించి ఈయన అడిగాడు, ఇటువంటి ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనకు కావల్సిన చట్టాలు, నియమాలకు సంబంధించిన సమాచారం, మార్గదర్శకాలు ప్రభుత్వ అధికారులు ఎవ్వరూ కూడా ఇవ్వడం లేదని తెలిపాడు. ప్రతిపాదిత ప్రాజెక్టు వలన, సమీపంలో ఉన్న పాఠశాల, జన నివాసాలు, వ్యవసాయ భూములు ప్రతికూలంగా ప్రభావితం అవుతాయని, నీరు కాలుష్యం చెంది, పశువుల్లు మృతి చెందుతాయని, పరిశ్రమ వలన వెదజల్లబడే కాలుష్యం, రసాయనాల వలన (1km వరకు) రోగాలు వ్యాపిస్తాయని చెప్పాడు. కొన్ని ప్రాంతాలు అనగా బొంతపల్లి, ఐ డి పి ఎల్, బాలానగర్, హైదరాబాద్ మరియు హుస్సైన్

సాగర్ చెర్వు మొదలగునవి ఫార్మా కంపెనీల వలన తీవ్రంగా కాలుష్యం భారిన పడినాయని తెలిపాడు. ఏవిధంగా నిరభ్యంతర ధృవీకరణ పత్రాన్ని ప్రతిపాదిత ప్రాజెక్టుకు ఇస్తారని ప్రశ్నవేస్తూ, ప్రతిపాదిత ప్రాజెక్టుకు వ్యతిరేకత తెలిపాడు.

**9. శ్రీ.శ్రీనివాస్ గౌడ్,శంకాపూర్ గ్రామము ః** ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనకు గాను ప్రాజెక్టు మరియు గ్రామానికి పాఠశాలకు మధ్య దూరం ఎంత ఉండాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను అడిగాడు మరియు ప్రతిపాదిత ప్రాజెక్టుకు వ్యతిరేకత తెలిపాడు.

**10. శ్రీ గంగాపూర్ స్వామి, శంకాపూర్ గ్రామము ః** ప్రతిపాదిత ప్రాజెక్టు శంకాపూర్ గ్రామానికి, పాఠశాలకు మరియు వ్యవసాయ భూములకు సమీపంలో ఉన్నందున తన వ్యతిరేకతను తెలిపాడు. పాఠశాలకు ప్రతిపాధిత ప్రాజెక్టు కేవలం 100 మీ దూరంలో ఉందని, వ్యవ సాయ భూములు మరియు పిల్లలు ప్రతిపాదిత ప్రాజెక్టు వలన భారీగా ప్రతికూలతలను పొందుతారని, మరియు ఇట్టి ప్రతిపాదిత ప్రాజెక్టు తమ గ్రామానికి అవసరం లేదని, ప్రతిపాదిత ప్రాజెక్టుకు, వ్యతిరేకత తెలిపాడు.

**11. శ్రీ శ్రీనివాస్,శంకాపూర్ గ్రామము ః** తమకు, తమ పిల్లల అస్థిత్వానికి హామి లేనందున ఇట్టి ప్రతిపాదిత ప్రాజెక్టు తమ గ్రామానికి అవసరం లేదని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని దీని వలన అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపి, ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపన వలన భవిష్యత్తులో నీరు, గాలి మరియు భూసారం కాలుష్యం భారినపడుతాయని, తద్వారా పశువుల సంపద, పిల్లలు, పంటలు మొదలైనవి పాడవుతాయని మరియు గ్రామం మొత్తము వలస పోవాల్సివస్తుందని అభిప్రాయపడ్డాడు. ఈ రోజుల్లో, మద్యం దుకాణాలు కూడా ప్రభుత్వ విధానాల వలన గ్రామాలకు 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపాడు. గ్రామంలో ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపన అడ్డుకుంటామని, ప్రతిపాదిత ప్రాజెక్టు అవసరం లేదని తన వ్యతిరేకతను తెలిపాడు.

**12. శ్రీ వల్లూరు రాములు, శంకాపూర్ గ్రామము ః** ఇంతకు మునుపు మాట్లాడిన వారి మాటలు నిజమని, ఇప్పటికే తాము ఖాజాపూర్ గ్రామంలో ఉన్న ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమ యొక్క వాయు మరియు దుమ్ము కాలుష్యాలను ఎదుర్కొంటున్నామని తెలిపాడు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని సంయుక్త కలెక్టర్ గారిని కోరాడు. ప్రతిపాదిత ప్రాజెక్టు సమీపంలో చిన్న కాలువ ఉందని, భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు వ్యర్థాలు ఇందులో కలిసి, గ్రామ చెరువు నందు నేరుగా కలుస్తాయని పాఠశాల కూడా ప్రతిపాదిత ప్రాజెక్టు సమీపంలోనే ఉందని తెలిపి ఆయన ప్రతిపాదిత పరిశ్రమ స్థాపను వ్యతిరేకించాడు.

**13. శ్రీ పాపర్ల దాసు, శంకాపూర్ గ్రామము ః** ఖాజాపూర్ గ్రామంలో ఉన్న ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమ నుండి దుమ్ము కాలుష్యం ఎదుర్కొంటున్నామని ఆయన గుర్తు చేశాడు.

ఆయన అన్న కొడుకు ఈ మధ్యనే ఈ ప్రాంతంలోని దుమ్ము కాలుష్యం వలన ఏర్పడిన మూత్రపిండాల సమస్యతో ఆసుపత్రి నందు చేరినట్లు మరియు చికిత్స కొరకు రూ. 30,000లు ఖర్చు అయినట్లు తెలిపాడు. భారీ వాహనాల రాకపోకల కారణంగా పెద్ద ఎత్తున దుమ్ము ఏర్పడు తుందని మరియు తన ఇల్లు రోడ్ ఎదురుగా ఉండటం వలన దుమ్ము మరియు ధూళి కాలుష్యాలు అణగటానికి రోజుకు 20 బిందెల నీరు చల్లుతున్నానని చెప్పాడు. రోడ్లు చాలా అద్వాన్నంగా ఉన్నాయని చెప్పి గ్రామాలలో ఈ పరిశ్రమలను ఎలా అనుమతిస్తారని ప్రశ్నించాడు. పేద ప్రజలకు హక్కులు లేవా అని ప్రశ్నించాడు. తదుపరి, ఆయన తన స్నేహితుడికి 5 ఎకరాల భూమి ఉన్నదని కొన్ని సమస్యల వలన వారు సాగు చేసుకోవడం లేదని చెప్పాడు. రైతులను, పేద ప్రజలను, సమాజాన్ని, పాఠశాలలను కాపాడాలని కోరుతూ ప్రతిపాదిత పరిశ్రమ స్థాపనను వ్యతిరేకించాడు.

**14. శ్రీ స్వామి, శంకాపూర్ గ్రామము :** ప్రతిపాథిత ప్రాజెక్టు గ్రామం నుండి 10 కి.మీ దూరంలో ఉన్నదని చెప్తూ యాజమాన్యంవారు పంచాయితీ నుండి నిరభ్యంతరణ ధృవీకరణ పొందినారని కానీ వాస్తవంగా ప్రతి పాదిత ప్రాజక్టు గ్రామానికి 100 మీ. దూరంలోనే ఉందని, మరి గ్రామం నుండి 10 కి.మీ. దూరంలో ఉన్నట్లుగా నిరభ్యంతరణ ధృవీకరణ పత్రం ఎలా జారీ చేస్తారని పాఠశాల కూడా ప్రతిపాదిత ప్రాజెక్టు సమీపంలోనే ఉందని, భవిష్యత్తులో అనేక సమస్యలు వస్తాయని అభిప్రాయపడ్డాడు. ప్రాజెక్టు యాజమాన్యం స్థానికులు ఉద్యోగాలు ఇస్తామని చెపుతుందని, ప్రాజెక్టు ఆరంభంలోనే కన్సల్టెంట్లు శబ్ద కాలుష్యం ఏర్పడుతుందని చెప్పారని, మరి తదుపరి దీన్ని తగ్గిస్తామని చెపుతున్నారని అన్నాడు. సోలార్ పవర్ ప్రాజెక్టు యాజమాన్యం వారు ఎంతమంది స్థానికులుకు ఉద్యోగాలు కలిపించారని, మరియు ప్రతిపాదిత ప్రాజెక్టు నిరభ్యంతరణ ధృవీకరణ పత్రం ఎలా పొందిందని అడిగాడు. ప్రతిపాదిత ప్రాజెక్టు అవసరం లేదని, దీని స్థాపనను వ్యతిరేకించాడు.

**15. శ్రీ గడిగట్ల పెంటయ్య, శంకాపూర్ గ్రామము :** తమకు గ్రామంలో ప్రతిపాదిత ప్రాజెక్టు అవసరము లేదని తెలిపాడు. ప్రతిపాథిత ప్రాజెక్టు మరియు గ్రామం మధ్య దూరం 8.0 మీ. కంటే తక్కువ ఉందని చెపుతూ, తమ పిల్లల భవిష్యత్తు కాపాడుకోవాలని, వోటర్ షూటర్‌గా ఉండాలని, రైతు రాజుగా ఉండాలని చెప్పాడు, ప్రతిపాదిత పరిశ్రమ స్థాపనను వ్యతిరేకించాడు.

**16. శ్రీ సిద్ది రాములు, శంకాపూర్ గ్రామము :** గతములో ఫార్మా పరిశ్రమ నందుతాను ఫిట్టర్‌గా పనిచేసినట్లు, చాలా ఫార్మా పరిశ్రమలు వ్యర్థాలను రోడ్లపైన వేస్తారని, వర్షాకాలములో వర్షపు నీరు వ్యర్థ రసాయనాలతో కూడి కలుషితమై కాలుష్య నీరు ఏర్పరుస్తున్నదని దీని ద్వారా పంటలు నాశనం అవుతున్నాయని, రాత్రి వేళలలో ఈ పరిశ్రమ భూమిపై

వ్యర్థాలను పారబోస్తారని మరియు ఖాళీ డబ్బాలను, రసాయన సీసాలను గోతులలో పూడ్చిపెడతారని తెలిపాడు. పరిశ్రమ నుండి వెలువడే వ్యర్థ కాలుష్యాలను శుద్ది చేయాలని, తరువాత తిరిగి పునర్వినియోగం చేయాలని లేదా సురక్షితముగా పారవేయాడం చేయాలని, దీనికి గాను రూ. 80,000/- వరకు పరిశ్రమలు ఖర్చు చేయవలసి వస్తుందని చెప్పాడు. కానీ ఈ విధంగా సొమ్ము ఖర్చు కాకుండా పరిశ్రమలు ఈ వ్యర్థాలను ఖాళీ ప్రదేశాలలో పారవేస్తున్నాయని తెలుపుతూ తాను పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకమని తెపిపాడు.

17. **శ్రీ సత్తయ్య, శంకాపూర్ గ్రామము :** గ్రామములోని యువత ఇప్పటికే వారి యొక్క అభిప్రాయములను వివరముగా తెలిపినారని కనుక ఇట్టి ప్రతి పాదిత ప్రాజెక్టు మేము కోరుకోవడం లేదని తెలిపాడు, ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనను వ్యతిరేకించాడు.

18. **శ్రీ పర్శ సిద్ది రాములు, శంకాపూర్ గ్రామము :** ఖాజాపూర్ గ్రామము నందు ఉన్న ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమ వలన దుమ్ము కాలుష్యము, వాయు కాలుష్యము ఏర్పడుచున్నదని మరియు ఇట్టి కాలుష్యము వలన పంటలకు రోగాలు వస్తున్నాయని తెలిపాడు. ఇప్పుడు శంకాపూర్ గ్రామములో ప్రతిపాదించిన ప్రాజెక్టు కూడా వాయు కాలుష్యం వెదచల్లునని కనుక ప్రతిపాదిత ఫార్మా పరిశ్రమస్థాపనను తాను వ్యతిరేకించుచున్నట్లు తెలిపాడు.

19. **శ్రీ బాలకృష్ణ, (య్య) శంకాపూర్ గ్రామము :** ఎన్నికల సమయములో ఖాజాపూర్ గ్రామము నందు ఉన్న ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమ దాదాపు 15 రోజులు నిర్వహించబడలేదని ప్రస్తుతం దీనిని నడుపుతున్నారని దుమ్ము మరియు వాయు కాలుష్యము ఏర్పడుతుందని మరియు ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనను తాను వ్యతిరేకిస్తునట్లు తెలిపాడు.

20. **శ్రీ పోచమ్, శంకాపూర్ గ్రామము :** ఇప్పటికే మాట్లాడినవారు చెప్పిన విధముగానే ప్రతిపాదిత ప్రాజెక్టు వలన సమస్యలు ఏర్పడతాయని తెలుపుతూ, ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు కొరకు నిరభ్యంతర ధృవీకరణ ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తూ, సర్పంచ్ లేకుండా ఏ ప్రభుత్వ అధికారులు నిరభ్యంతర ధృవీకరణ ఇచ్చారని? గ్రామస్తుల సహకారము లేకుండా పరిశ్రమ యాజమాన్యము నిరభ్యంతర ధృవీకరణలు ఎలా తీసుకుందని ప్రశ్నించాడు. ఇప్పటికే ఖాజాపూర్ గ్రామమునందు ఉన్న ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమ వలన దుమ్ము కాలుష్యము, వాయు కాలుష్యము సమస్యలను ఎదుర్కొంటున్నామని గుర్తుచేశాడు. ప్రభుత్వ అధికారులను ఈ విషయములో గ్రామస్తులకు సహాకరించాల్సింటిగా కోరుతూ ప్రతిపాదిత ప్రాజెక్టు తమకు అవసరం లేదని మరియు దీని స్థాపనకు వ్యతిరేకత తెలిపాడు.

**21. శ్రీ పర్శ సత్తయ్య, శంకాపూర్ గ్రామము :** పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ లేనప్పుడు ప్రతిపాదిత ప్రాజెక్టు నిరభ్యంతర ధృవీకరణను ఎలా ఇచ్చారని అడుగుతూ, ప్రాజెక్టు తమకు అవసరం లేదని మరియు దీని స్థాపనకు వ్యతిరేకత తెలిపాడు.

**22. శ్రీ వై. చెన్నకేశవ రెడ్డి (సామాజిక కార్యకర్త మరియు ఎన్.జి.ఓ.):** ఈ యొక్క పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని ప్రజల అభిప్రాయము, సూచనలు సేకరించుటకు నిర్వహించబడుచున్నదని తెలిపినాడు, తాము ఈ ప్రాంతములో వివరమైన అధ్యయనమును, చేసినామని వ్యర్థ జలాల మరియు మలినాల శుద్ధి గురించి తాము పోరాడామని తెలిపాడు. కేంద్ర ప్రభుత్వ నియమాల ప్రకారం ప్రతి పరిశ్రమ విధిగా వ్యర్థజలాలను శుద్ధి పర్చే ప్లాంట్ నిర్మాణం చేయాలని కానీ చిన్న పరిశ్రమలు వాట పరిసరాలలో వీటని ఇప్పటి వరకు నిర్మాణం చేయలేదని, ప్రభుత్వాన్ని ఈ నిర్మాణాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపాడు. సుమారు నాలుగన్నర సంవత్సరాల తరువాత ప్రభుత్వము వ్యర్థ జలాలను శుద్ధి పర్చే ప్లాంట్ నిర్మాణం చౌటుప్పల్ నందు మరియు ఇతర నాలుగు చోట్ల చేపట్టిందని అదే విధంగా బి హెచ్ ఈ ఎల్ నందు కూడా నిర్మాణము చేసినదని తెలిపాడు. గౌరవ ముఖ్యమంత్రిని మరియు పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిని , చౌటుప్పల్ నందు మరియు ఇతర ప్రాంతాలలో శుద్ధి చేయు ప్లాంట్ ఏర్పాటు చేయమని కోరినట్లు తెలిపాడు. చిన్న పరిశ్రమలు శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు చేసుకొనే స్థితిలో లేనందున, సుప్రీంకోర్టు కూడా చిన్న పరిశ్రమలకు శుద్ధి చేసే ప్లాంట్ నిర్మించడానికి సహకారం చేయాలని రాష్ట ప్రభుత్వాలను కోరిందని చెప్పారు. గౌరవ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఒక శుద్ధి కేంద్రాన్ని ఆరంభించారని మరియు ఇట్టి శుద్ధి ప్లాంట్ ఈ ప్రదేశంలో కూడా అవసరమని తెలిపారు. పరిశ్రమలు సామాజిక బాధ్యతగా కొన్ని నిధులను వీటికి ఖర్చు చేయాలని పరిశ్రమలు విద్య, ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమం క్రింద కూడా కొంత ఖర్చు చేయాలని మరియు పరిశ్రమలు సామాజిక బాధ్యతగా సి యస్. ఆర్. నిధులను హరిత వనాల వృద్ధికి వినియోగించాలని పరిశ్రమలు ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని తెలిపాడు. ప్రాజెక్టు ప్రతిపాదకులు, పర్యావరణ అడవుల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారము ఈ ప్రాంతములో అధ్యయనం చేశారని కేవలం పర్యావరణం మరియు ఆడవుల మంత్రిత్వ శాఖ మాత్రమే అనమతులను ఇస్తుందని, కాలుష్య నియంత్రణ మండలి లేదా ఇతర ప్రభుత్వ శాఖల ద్వారా ఇవ్వబడదని తెలిపాడు. సి. యెస్ ఆర్ నిధులు 10 కి.మీ. పరిధిలోని ప్రభావిత గ్రామాల ప్రజల కొరకు ఖర్చు చేయాలని అభిప్రాయపడ్డాడు. ఆరంభములో పరిశ్రమలన్ని ఉద్యోగాలు ఇస్తామని మరియు పర్యావరణ అనుకూల చర్యలు తీసుకుంటామని అంటారని తదుపరి తీసుకోరని ప్రతి లీటరుకు రూ. 10/- చొప్పన వ్యర్థ జలాలను మరియు మలిన జలాలను శుద్ధి చేయడానికి లెక్క కట్టాలని సాధారణంగా, పరిశ్రమలు డబ్బు

మిగిల్చుకోవడానికి వ్యర్థాలను ఖాళీ ప్రదేశాలలో లేదా రోడ్ల పైన పడవేస్తారని తెలిపాడు. పరిశ్రమలు కాలుష్య నియంత్రణకు విస్తృతమైన అధ్యయనం జరపాలని మరియు నియంత్రణ చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఏ రకమైన ప్రతికూలతలు కలిగించకుండా స్థాపన చేయబడాలని తెలిపాడు.

**23. శ్రీ చంద్రం గౌడ్, పత్రికా విలేఖరి, శేరిపల్లి గ్రామము :** ప్రాజెక్టు సారాంశంలో గ్రామం నుండి 1.2 కి.మీ దూరంలో ప్రతిపాదిత ప్రాజెక్టు ఉన్నదని తెలిపారని, కాని వాస్తవంగా ప్రతిపాదిత ప్రాజెక్టు గ్రామానికి కేవలం 100 మీ. దూరంలోనే ఉందని చెప్పారు. ప్రాజెక్టు సారాంశం నందు 3.0 కి.మీ. పరిధిలోని శేరిపల్లి చెర్వు మరియు వ్యవసాయ భూముల పంటల గురించి రాయలేదని, ప్రతిపాదిత ప్రాజెక్టు గ్రామానికి 2.0 కి.మీ. దూరంలో స్థాపన చేయబడాలని తెలిపాడు. ప్రతిపాదిత ప్రాజెక్టు పరిధిలో నార్సింగి శివారు, శేరిపల్లి శివారు మరియు శంకాపూర్ శివారు వస్తాయని కానీ, ప్రజాభిప్రాయ సేకరణ సమాచారము శేరిపల్లి గ్రామానికి ఇవ్వబడలేదని తెలిపాడు. ప్రాజెక్టు సారాంశం నందు కోమాట్పల్లి అటవీ ప్రాంతము గురించి ప్రస్తావించారు కానీ వల్లూరు అటవీ ప్రాంతము గురించి చెప్పలేదని తెలిపి హాజరైన ప్రజలను ప్రతిపాదిత ప్రాజెక్టుకు సమ్మతించవద్దని కోరుచూ పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకత తెలిపాడు.

**24. శ్రీ వల్లూరు కిష్టయ్య ,మాజీ వార్డ్ సభ్యుడు, శంకాపూర్ గ్రామము :** గ్రామ పంచాయతీ ప్రతిపాదిత ప్రాజెక్టుకు నిరభ్యంతర ధృవీకరణ ఇవ్వలేదని మరియు గతములో సోలార్ పవర్ ప్రాజెక్టు యాజమాన్యం వారిని శంకా పూర్గ్రామపంచాయతీ వారికి పన్ను చెల్లించాలని కోరామని తెలిపాడు. భూమిని సర్వే చేయించిన తదుపరి చాలాసార్లు కోరిన మీదట శంకాపూర్ గ్రామ పంచాయితీ వారికి యాజమాన్యం వారు రూ. 7.0 లక్షలు చెల్లించారని తెలిపాడు. సరైన విధంగా ఈ డబ్బును శంకాపూర్ గ్రామంలో వివిధ కార్యకలాపాలను వినియోగం చేశామని, ప్రతిపాదిత ప్రాజెక్టుకు నిరభ్యంతర ధృవీకరణ ఇవ్వలేదని మరల తెలిపాడు. గ్రామం పూర్తిగా వ్యతిరేకిస్తున్న కారణంగా ఈ ప్రతిపాదిత ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ప్రభుత అధికారులను కోరాడు. పరిశ్రమ స్థాపనకు బలంగా వ్యతిరేకత తెలిపాడు.

**25. శ్రీ బొజ్జ యానాది, మెస్సర్స్ క్రిసెన్షియా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, (ప్రాజెక్టు ప్రతిపాదకుల ప్రతినిధి) :** పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వ శాఖ మరియు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలు మరియు నియమాల ప్రకారం ప్రాజెక్టు ప్రతిపాదనలు తయారు చేయబడ్డాయని, తగిన పత్రాలతో అనుమతుల కొరకు దరఖాస్తు చేయబడినదని,తెలంగాణ ప్రభుత్వ టి యస్ ఐ పాస్ ద్వారా దరఖాస్తు చేసి గ్రామ పంచాయతీ నుండి

అనుమతులు పొందామని, కేవలం పర్యావరణ అనుమతుల కొరకు పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వ శాఖ వారికి దరఖాస్తు చేయబడినదని తెలిపాడు. పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రస్తావనల యొక్క నియమాల ప్రకారం పర్యావరణ ప్రభావిత అంచనా తయారు కొరకు మంత్రిత్వ శాఖ వారి చేత గుర్తించబడిన మెస్సెర్స్ ప్రగతి ల్యాబ్స్ అండ్ కన్సల్టెంట్లకు అప్పగించామని, దీనికి అనుగుణంగా, మెస్సెర్స్ ప్రగతి ల్యాబ్స్ అండ్ కన్సల్టెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రాంతములోని 10 కి.మీ. పరిధిలో పరిసరాల నీరు, భూగర్భ జలాలు, గాలి, వాయువు, ఉపరితల జల ము, భూమి యొక్క సారము దాని స్వభావం, భూ ఆవరణ మరియు సామాజిక అంశాలు మొదలగువాటిపైన అధ్యాయనం నిర్వహించారని మరియు నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారని తెలిపినాడు. ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపనకు అనుమతులు పొందడానికి ఇవ్వబడిన నోటిఫికేషన్ ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ తప్పనిసరి అని తెలిపాడు. ప్రస్తుత ప్రజాభిప్రాయ సేకరణ వివరాలను ఈనాడు (తెలుగు) మరియు హాన్స్ ఇండియా (ఆంగ్ల) దిన పత్రికలలో తేది. 20.11.2018 నాడు ప్రజల నుండి సూచనలు, అభిప్రాయములు, వ్యాఖ్యానములు మరియు అభ్యంతరములు సేకరించుటకు ప్రచురించినట్లు మరియు పర్యావరణ ప్రభావిత అంచనా, సారాంశము యొక్క ప్రతులు ప్రజలకు అందుబాటులో వివిధ కార్యాలయములలో ఉంచినట్లు, వివరమైన చర్చల తదుపరి ప్రభుత్వము నిర్ణయం తీసుకుంటుందని తెలిపినాడు.

**26. ప్రజాభిప్రాయ సేకరణ సమావేశపు ఛైర్మన్ - సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా అదనపు మెజిస్ట్రేట్ :** ఛైర్మన్ మాట్లాడుతూ, ప్రజలు కోరిన విధంగా నిరభ్యంతర ధృవీకరణ పత్రము ప్రతిని మరియు ప్రాజెక్టు నివేదికను గ్రామ పంచాయతీ కార్యాలయములో ఉంచుతామని, ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపన కొరకు ఇవ్వబడే పర్యావరణ అనుమతుల కొరకు జిల్లా పరిపాలన యంత్రాంగం సంప్రదింపులతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించబడుతుందని చెప్పాడు. ప్రజల అభిప్రాయాన్ని సేకరించిన తదుపరి ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపన కొరకు పర్యావరణ అనుమతులు ఇవ్వబడటాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపాడు. ఈ కార్యవ్యవహారాలు అన్నీ దృశ్య శ్రవణాలుగా నమోదు చేయబడ్డాయని మరియు తదుపరి చర్యలు తీసుకోవడానికి సమావేశ అంశాలు పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వ శాఖ, SEIAA కు పంప బడతాయని తెలిపాడు.

**27. పర్యావరణ ఇంజనీర్, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,ఆర్.సి.పురం :** ఈయన సమావేశాన్ని ముగిస్తూ, ఛైర్మన్, ప్రభుత్వ అధికారులకు, పాల్గొన్నవారికి, పోలీసు మరియు పత్రికల వారికి శాంతియుతముగా సహావేశం నిర్వహించడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియచేసి, ఈ సమావేశము యొక్క అంశములు దృశ్య శ్రవణ

చిత్రీకరణ చేయబడినదని మరియు తదుపరి చర్యలు తీసుకోవడానికి వీటిని పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వశాఖ,SEIAAకు పంపబడతాయని, ఈ ప్రతులన్ని వివిధ కార్యాలయాలలో ప్రజల కొరకు అందుబాటులో ఉంచబడతాయని తెలిపాడు.

ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నందు నాలుగు అభ్యర్ధనలు / మహాజర్లను ప్రజల నుండి తీసుకోవడం జరిగినదని, వాటియొక్క ప్రతులను, హాజరు, నమోదు చేయబడిన దృశ్య, శ్రవణము రికార్డులను ఇక్కడ తగు సమాచారం కొరకు జత చేయడం జరిగింది.

| | |
|---|---|
| Sd/- | Sd/- |
| **పర్యావరణ ఇంజనీర్** | **సంయుక్త కలెక్టర్ మరియు** |
| **తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,** | **జిల్లా అదనపు మెజిస్ట్రేట్, మెదక్ జిల్లా.** |
| **ప్రాంతీయ కార్యాలయం, ఆర్సీపురం.** | |

**ENVIRONMENTAL ENGINEER**
T.S. Pollution Control Board
Regional Office R.C.Puram
Sangareddy Dt. 502 032